# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానెల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :444 (కాంప్లిమెంటరీ కాపీ) మంగళవారం 20 ఆగస్టు 2024 పేజీలు : 12

Digital Edition


# మమతా బెనర్జీపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టు



**ప్రజా గొంతుక డెస్క్**

కోల్కతాలో వైద్యురాలిపై హత్యాచారం ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఆ ఘటనను ఖండిస్తూ వైద్యసిబ్బంది, విద్యార్థులతో సహా పలువురు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ విద్యార్థి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టు పెట్టాడు. దాంతో ఆ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.మాజీ ప్రధాని ఇందిరా గాంధీని కాల్చి చంపినట్లే మమతా బెనర్జీపైనా కాల్పులు జరపాలంటూ తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్లో రాసుకొచ్చాడు. ఒకవేళ ఈ ప్రయత్నంలో విఫలమైనా తానేమీ నిరుత్సాహపడబోనని సదరు స్టూడెంట్ రాసుకొచ్చాడు.ఈ పోస్టును చూసిన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు సదరు విద్యార్థిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిందితుడు బీకాం సెకండియర్ చదువుతున్న కీర్తిశర్మగా పోలీసులు పేర్కొన్నారు. విద్యార్థి బెదిరింపు పోస్టు.. రెచ్చగొట్టేదిగా, వర్గాల మధ్య విద్వేషాన్ని పెంచేదిలా ఉందని తెలిపారు.అంతేకాదు, ఈ నెల 9న కోల్ కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో హత్యాచారానికి గురైన బాధితురాలి పేరు, ఫొటోలను కూడా సోషల్ మీడియాలో పోస్టు చేసినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు. దీంతో సీఎంపై హత్యాయత్నానికి, అల్లర్లకు రెచ్చగొట్టడం, అత్యాచార బాధితురాలి వివరాలను బయటపెట్టడం తదితర నేరాల కింద స్టూడెంట్ ను అరెస్టు చేసినట్లు కోల్ కతా పోలీసులు తెలిపారు

# రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ సింఘ్వీ నామినేషన్




**ప్రజా గొంతుక డెస్క్**

తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ స్వింఘ్వీ నామినేషన్ వేశారు. అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారికి ఆయన నామినేషన్ పత్రాలు అందజేశారు. మొత్తం నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ ఇన్చార్జ్ దీపాదాసమున్షి, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరు అయ్యారు.అసెంబ్లీ దగ్గర రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. "అక్క, చెల్లెమ్మలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు. మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున పథకాలు తీసుకువచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అందించాం. కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు రుణాలు ఇవ్వలేదు.. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు రుణాలు ఇచ్చింది. మహిళల రక్షణ విషయంలోను మా ప్రభుత్వం హై ప్రయారిటీ ఇస్తుంది. అభిషేక్ సింఘ్వీ మను స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం నుంచి వచ్చారు. మన రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యుడిగా అభిషేక్ సింఘ్వీ మను వెళ్ళడం వలన మన రాష్ట్రానికి అన్నివిధాల న్యాయం జరుగుతుంది. అభిషేక్ సింఘ్వీ మను రాజ్యసభ ఎన్నిక ఏకగ్రీవం కావాలని కోరుకుంటున్నాను'అని అన్నారు.

ఆదివారం సింఘ్వీని రాజ్యసభ అభ్యర్థిగా సీఎల్పీ తీర్మాణం చేసింది. ఈ క్రమంలో తెలంగాణ నుండి రాజ్యసభ సభ్యుడిని కావడం గర్వంగా ఉందని సింఘ్వీ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన హక్కుల విషయంలో రాజ్యసభతో పాటు కోర్టుల్లో నా వాదన వినిపిస్తానని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డికి రాఖి కట్టిన సీతక్క...



**ప్రజా గొంతుక డెస్క్**

రక్షా బంధన్ సందర్భంగా జూబ్లీహిల్స్లోని ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి నివాసం వద్ద సందడి నెలకొంది. కాంగ్రెస్ మహిళా నేతలు ముఖ్యమంత్రికి రాఖీలు కట్టారు. సీఎం రేవంత్ రెడ్డికి, ఆయన మనవడికి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, సీఎంకు రాఖీ కట్టారు. బంద్రు శోభారాణి, కాల్వ సుజాత, మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద కూడా ముఖ్యమంత్రి రేవంత్కి రాఖీలు కట్టారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ రాఖీ కట్టారు.

# విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్



**ప్రజా గొంతుక డెస్క్**

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంకైలాసపట్నంలో కలుషితాహారం తినడం వల్ల విద్యార్థులు మరణించిన ఘటనపై వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సరైన పర్యవేక్షణ కొరవడిందనడానికి ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తుందన్నారు.చికిత్స పొందుతున్న ఇతర విద్యార్థులకు మంచి వైద్య సదుపాయాలను అందించాలని, మరణించిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలు, బురద జల్లుడు కార్యక్రమాలు ఇకనైనా మాని వ్యవస్థలపై దృష్టి పెట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు.కాగా అనకాపల్లి జిల్లా కైలాసపట్టణంలోని అనాథాశ్రమంలో.. కలుషితాహారం తిని పలువురు విద్యార్థులు అస్వస్థతకు గుర య్యారు. వీరిలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జాషువా, భవాని, శ్రద్ధ మరణించారు. మిగతా 24 మందికి నర్సీపట్నం, అనకాపల్లి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారుసదుపాయాలను అందించాలని, మరణించిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# శాంతియుతంగా నిరసన చేస్తే అరెస్టు చేస్తారా..




**ప్రజా గొంతుక డెస్క్**

రుణమాఫీ కాలేదని నిరసనకు దిగిన రైతులను అరెస్టు చేస్తారా? అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్రావు ప్రశ్నించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో రైతుల అరెస్టు హేయమైన చర్య అని విమర్శించారు. ప్రజాపాలన అంటూ అప్రజాస్వామిక విధానాలు పాటిస్తారా అని నిలదీశారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిని అరెస్టు చేస్తున్నారు. రైతులు రుణమాఫీ కాలేదని కలెక్టరేట్లు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఏం చేయాలో తెలియక చివరకు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. రైతు బంధు రాక.. రుణమాఫీ కాక.. అన్నదాత ఆవేదనలో ఉన్నాడు. వాళ్లు పొలం పనులు చూసుకోవాలా.. రుణమాఫీ కోసం తిరగాలా? అరెస్టయిన రైతులకు మా పార్టీ అండగా నిలుస్తుంది" అని హరీశ్రవు తెలిపారు.

# అక్కచెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు.

**ప్రజా గొంతుక డెస్క్**



ప్రియమైన తెలుగింటి ఆడపడుచులకు, అనునిత్యం ఆశీస్సులు కురిపించే అక్కచెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు. తెలుగుదేశం పార్టీ ఆది నుంచి ఆడపడుచుల పక్షపాతి. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించడమే కాకుండా ప్రభుత్వపరంగా ఇచ్చే పథకాలను, ఆస్తులను మహిళల పేరు పైనే ఇచ్చే సంస్కరణ తెచ్చింది కూడా తెలుగుదేశమే. మహిళా సాధికారత కోసం 'డ్వాక్రా' సంఘాలు, బాలికా విద్యకు ప్రోత్సాహం, స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో మహిళా సంక్షేమం కోసం కృషిచేశాం. ఆడబిడ్డల ఆత్మగౌరవం, భద్రత, అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటిస్తూ%ూ% ఈ 'రక్షాబంధన్' సమయంలో మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ మీకు అన్నివేళలా, అన్నివిధాల అండగా ఉంటానని హామీ ఇస్తున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.

రక్షాబంధన్ సందర్భంగా మహిళాలోకానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ పండుగ అని అన్నారు. కుటుంబ బాంధవ్యాలకు అధిక ప్రాధాన్యమిచ్చే మన భారతీయులకు శ్రావణ పౌర్ణమినాడు వచ్చే ఈ రాఖీ పండుగ ఒక ఆనందాల వేడుక అని వెల్లడించారు. ఈ పర్వదినం సందర్భంగా అక్కాచెల్లెళ్లు అందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు.

# పలు కంపెనీల సీఈవోలతో సీఎం చంద్రబాబు సమావేశం

**ప్రజా గొంతుక డెస్క్**




పారిశ్రామికవేత్తలు ఉపాధి, సంపద సృష్టిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. శ్రీసిటీలోని బిజినెస్ సెంటర్లో పలు కంపెనీల సీఈవోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని, ఈ సంపద సంక్షేమానికి దోహదం చేస్తుందని చెప్పారు. 19915 66 దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలయ్యాయి. పెట్టుబడులు రాబట్టేందుకు పలు దేశాల్లో పర్యటించాను. భారత్ను ఐటీ.. ప్రపంచ పటంలో నిలుపుతుందని ఆనాడే చెప్పాను. గతంలో పీపీపీ విధానంలో హైటెక్ సిటీ చేపట్టాను. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారు. ప్రపంచంలో ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారతీయుడు ఉంటారు. ఇందులోని ప్రతి నలుగురిలో ఒక ఏపీ వ్యక్తి ఉంటారు.ఏర్పాటయ్యాయి. సెజ్, డొమెస్టిక్ జోన్, ఫ్రీట్రేడ్ జోన్లు వచ్చాయి. 220 కంపెనీల ఏర్పాటుకు ఇక్కడ అవకాశం ఉంది. ఒకేచోట 30 కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యాం. ఆటోమేటివ్, ఎలక్ట్రానిక్స్, ఎఫ్ఎంసీజీ పరిశ్రమలు వచ్చాయి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటయ్యాయి. 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, 4 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించడం చాలా గొప్ప విషయం" అని చంద్రబాబు తెలిపారు.చెన్నై, కృష్ణపట్నం, తిరుపతి ప్రాంతాలకు శ్రీసిటీ దగ్గరగా ఉందని చంద్రబాబు అన్నారు. శ్రీసిటీని అత్యుత్తమ ఎకనమిక్ జోన్గా తయారు చేయాలనేది తన ఆలోచనని చెప్పారు. " శ్రీసిటీ ఐజీబీసీ గోల్డెన్ రేటింగ్ గుర్తింపు వచ్చేలా కృషి చేస్తున్నాం. పచ్చదనం కోసం వందశాతం వర్షం నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటాం. శ్రీసిటీకి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అత్యంత అనుకూల నివాసయోగ్య ప్రాంతంగా మారుస్తాం. సహజంగా చల్లనివాతారవణం కల్పనకు చర్యలు తీసుకుంటాం.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి పెన్షన్ల సాధనకై అన్నదాన కార్యక్రమం చేపట్టిన

బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి
(ప్రజా గొంతుక న్యూస్) (నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి) హాలియా( షేక్ షాకీర్)




నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, అనుముల మండలం, హాలియ మున్సిపాలిటీ పరిధిలో నాగార్జునసాగర్ నియోజకవర్గం లో వున్నటువంటి వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,బీడి కార్మికులు, చేనేత కార్మికులకు 4000/-రూపాయల పెన్షన్ మరియు వికలాంగులకు 6000/-రూపాయలు పెన్షన్ సాధనకై నాగార్జునసాగర్ నియోజకవర్గ సదస్సు సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిచే అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందిఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు హరి,కమిటీ సభ్యులు మరియు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ: రిక్వెస్ట్ బస్ స్టాప్ ప్రారంభం



ప్రజా గొంతుక ఆగస్టు 19 డివిజన్ ప్రతినిధి సిరం దాస్ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండలోని భక్త మార్కండేయ స్వామి దేవాలయం వద్ద ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన రిక్వెస్ట్ బస్ స్టాప్ ను ఆర్టీసీ అధికారులు, దేవాలయ కమిటీ దాతలు సోమవారం ప్రారంభించారు. ఆర్టీసీ టిఏ 2 వహీద్ మాట్లాడుతూ.. ప్రజల సేవల కోసం ఆర్టీసీ పని చేస్తుందని, దేవాలయం వద్ద బస్సులు నిలపడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డీప్లాల్ జయలక్ష్మి, దేవరకొండ: రిక్వెస్ట్ బస్ స్టాప్

## అక్క చెల్లెమ్మలు అన్ని రంగాలలో రాణించాలి



ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు
యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 19 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మాజీ జడ్పిటిసి వాకిటి. పద్మ. అనంతరెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి సోమవారం రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అక్కా చెల్లెమ్మలు అన్ని రంగాలలో సంతోషంగా ఉండాలని అన్నారు ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఉన్నందుకు సంతోషిస్తున్నామన్నారు

## కొప్పునూరులో శు నకాల స్వైర విహారం

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఆగస్టు 19:-



చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామంలో కొద్ది రోజుల నుండి శునకాలు బైకులపై వెళ్లే వ్యక్తులను వెంబడిస్తూ అలాగే దారిలో కాలి నడకన వెళ్తున్న చిన్నారులను పెద్దలను గ్రామంలో వ్యక్తులపై దాడులు చేస్తూన్నాయి.ఈ క్రమంలో జనాలు బయ భ్రాంతులకు లోనవుతున్నారు. గ్రామంలోని ప్రజలు శునకాల దాడికి బయటికి వెళ్లాలంటే భయాందోళనకు గురి అవుతున్నారు.గ్రామ శు నకాలకు నియంత్రణ వ్యాక్సిన్లు చేయాలని. గ్రామ అధికారులకు,స్పెషల్ ఆఫీసర్లకు,తెలియజేస్తూ గ్రామ శునకాల భారీ నుండి ప్రజలను కాపాడాలని గ్రామస్తులు తెలియజేసారు.

## పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్)ప్రతినిధి:: షేక్ షాకీర్ (నాగార్జున సాగర్ నియోజక వర్గం) (తిరుమలగిరి సాగర్ మండలం)



నల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం,అల్వాల గ్రామ వాస్తవ్యులు అయినటువంటి పల్ రెడ్డి లక్ష్మారెడ్డి మనవరాలు శ్రీకర్ రెడ్డి -శిరీష ల పుత్రిక ఐనిక రెడ్డి మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గౌరవ బుసిరెడ్డి పాండురంగారెడ్డిబుసిరెడ్డి పాండురంగారెడ్డి తో పాటు.తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ యంపిపి, తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,శాగం కోటిరెడ్డి,గజ్జల శివానంద రెడ్డి, అనుముల కోటేష్, నితిన్,ఇస్రం లింగస్వామి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి మరియు అల్వాల గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్నేషనల్ జపాన్ కరాటే బృందాన్ని కలిసిన తెలంగాణస్పోర్ట్స్ నల్లగొండ జిల్లా కరాటే అసోసియేషన్

జపాన్ కరాటే బృందంతో బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్: కే.సైదులు
(ప్రజా గొంతుక న్యూస్)ప్రతినిధి //షేక్ షాకీర్//(నాగార్జున సాగర్ నియోజక వర్గం) హాలియా// నల్లగొండ జిల్లా//




జేకేఏ.ఇంటర్నేషనల్ కరాటే అసోసియేషన్50. సంవత్సరాలు అయిన.సందర్భంగా. ఇంటర్నేషనల్ టోర్నమెంట్ నీర్వహించడం జరుగుతుంది.2025న జనవరి.లో.దానికి ఈరోజు హైదరాబాదులో జపాన్ మాస్టర్స్. తక్కువనియా తనయా సిహాన్. ఆనంద్ రతన్ సిహాన్.తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ చీఫ్ రాపోలు సుదర్శన్ మాస్టర్, దయానంద్ మాస్టర్, తో కలిసి వారి చేతుల మీదుగా. పోస్టర్ను రిలీజ్ చేయడం జరిగింది కే.సైదులు మాస్టర్ బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్.అనుముల.నల్గొండ జిల్లా.తెలంగాణ కరాటే బృందం పాల్గొనడం జరిగింది

## ఆడపిల్లలను,పుట్టనిద్దాం,ఎదగనిద్దాం చదవనిద్దాం




ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాఖి పౌర్ణమి
(ప్రజా గొంతుక న్యూస్) ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//దేవరకొండ//

విద్యార్థుల అండ ఎస్ఎఫ్ఐ జెండా అనే నినాదంతో విద్యార్థినీలతో రాఖీ పౌర్ణమి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్,జొన్నలగడ్డ చరణ్, రామావత్ అఖిల్ సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## సరస్వతీ విద్యా నికేతన్ లో రాఖీ పండుగవేడుక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




చర్ల మండలంలోని శ్రీ సరస్వతీ విద్యా నికేతన్ లో రాఖీ పండుగను పురస్కరించుకొని ఆర్ట్స్అండ్ క్రాఫ్ట్ విభాగంలో రాకీ మేకింగ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లిఖిత మాట్లాడుతూ విద్యార్థులు సొంతంగా రాఖీ తయారు చేసుకోవడం వలన రాఖీలోకి పాజిటివ్ శక్తి ప్రవేశిస్తుందని రాఖి కట్టించుకున్న సోదరుడికి శక్తిని ఇస్తుందని,మంచి జరగాలన్న ఆలోచన శక్తి రక్షాబంధన్ లో రక్షగా మారుతుందని,అంతేకాకుండా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ వలన పిల్లలకు సృజనాత్మక శక్తి, ఆత్మవిశ్వాసం,బావ వ్యక్తీకరణ జ్ఞాపకశక్తి, మోటార్ మరియు అనేక నైపుణ్యాలు మెరుగుపడతాయని, కేవలం చెల్లిను అక్కను సోదరిలా భావించడం కాకుండా రాఖీ పండుగను స్కూల్లో జరుపుకోవడం వలన విద్యార్థులలో సోదరభావం అలవడుతుంది.సమాజంలో జరిగే ఆకృత్యాలను కొంతమేర నిర్మూలించవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉష, రాజేశ్వరి, వినతి, అరుణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే వేముల.వీరేశం
యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 19 ప్రజా గొంతుక ప్రతినిధి



అక్క చెల్లెమ్మలు అందరూ అన్ని రంగాలలోనూ సంతోషంగా ఉండాలి అని రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం రామన్నపేట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాదే.శోభారాణి ఎమ్మెల్యే వేముల వీరేశం కు రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు

## ప్రజా గొంతుక న్యూస్ పై ఒక కవిత



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మూగబోయిన జీవితాలకు
మూగబోయిన బ్రతుకులకు
ఆదరణ కరువై...
బ్రతుకే భారమవుతున్న సమయంలో...
బ్రతుకు జీవుల కొరకు..
కుల మతాలకు అతీతంగా..
ఏవో నిజం లాంటి అరుపులు వినిపిస్తూ..
రైతు భరోసా కొరకు..
విద్యార్థుల భవిష్యత్తు కొరకు..
పేదల భవితవ్యం కొరకు..
నిప్పులాంటి నిజాల్ని లెవనెత్తి
కసిగా అరిచే ఆ శబ్దం.. వచ్చిన
ప్రజా గొంతుక...
ప్రజల పక్షం ప్రజల నేస్తం..
మూగబోయిన జీవితాలను తట్టి లేపే డిజిటల్ పత్రిక ప్రజా గొంతుక....!
మీ తంగెళ్ళపల్లి శంకరాచారి (కవి, రచయిత. చర్ల మండలం )

## పద్మశాలి భవనమునందు జంధ్యాల పూర్ణమి వేడుకలు




ప్రజా గొంతుగా /కేసముద్రం /ఆగస్టు/19

కేసముద్రం మండల పద్మశాలి సంఘ భవనం నందు కుల బాంధవుల చేత జంధ్యాల పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది పూజారి జంజిరాల సోమేశ్వర్ దేవతారాధన స్తోత్రం చేస్తూ కాశీ నుండి తీసుకొని వచ్చిన నూతన యజ్ఞోపవీతాన్ని కుల బంధువులు ధరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కేసముద్రం మండలం అధ్యక్షులు సామల నరసయ్య కోశాధికారి మామిడాల శ్రీనివాస్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుల సామల రమేష్ పట్టణ కోశాధికారి మిడతనపల్లి ప్రకాష్ మండల కార్యవర్గ సభ్యులు సామల లక్ష్మీనారాయణ సామల వెంకటేశ్వర్లు సామల నరసయ్య సామల సూరయ్య మాద కొమురయ్య సామల రామస్వామి కటకం శంకర్ లింగం కటకం హరిప్రసాద్ సామల మల్లేష్ సామల దిలీప్ సామల లింగమూర్తి సామల శ్రీనివాస్ గడ్డం సంతోష్ గౌరవ కుల పెద్దలు సామల లక్ష్మీనారాయణ సామల మార్కండేయ పాల్గొని భక్త మార్కండేయని ఆశీస్సులు పొందడం జరిగింది అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ జరిగింది

# పెద్దపల్లి పట్టణంలోని ట్రాఫిక్ సమస్య, ప్రమాదాల నివారణకు చర్యలు.

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి





ట్రాఫిక్ సిగ్నల్, ఐ ల్యాండ్స్, సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రధాన కూడాళ్ళ పరిశీలించిన సీపీ .కమిషనరేట్ లో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించడమే ప్రధాన లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలో కూనరం క్రాస్ రోడ్, కమాన్ చౌరస్తా, అయ్యప్ప టెంపుల్ ఏరియా, బస్ స్టాండ్ , మంథని ఫ్లై ఓవర్ చౌరస్తా లో వద్ద ట్రాఫిక్ సిగ్నల్ సిస్టం ఏర్పాటు, ట్రాఫిక్ సమస్య, ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సిగ్నల్, ఐ ల్యాండ్స్, సిసి కెమెరాల ఏర్పాటుకు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ మరియు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ లతో కలిసి పరిశీలంచారు.ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ,జాతీయ రహదారుల సంబందించిన వారు, రెవిన్యూ, మున్సిపల్ శాఖ, పంచాయితీ రాజ్ రోడ్లు, ఆర్ అండ్ బి ,సంబంధిత గ్రామ పంచాయితీ అధికారులు పోలీస్ శాఖ వారు కలిసి కమిషనరేట్ లోని అన్ని రోడ్ల సమగ్ర సమాచారం, ఏ రోడ్డుపై ఎక్కడెక్కడ క్రాసింగ్స్, ఎక్కువ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రధాన పట్టణంల గుండా ఉన్న ప్రధాన రహదారిపై అధికవాహనాల రాకపోకలు ,రద్దీ కారణంగా జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ ట్రాఫిక్ సిగ్నల్స్ ను, ఐల్యాండ్స్, సిసి కెమెరాల ఏర్పాటు చేయడానికి నిర్ణయించింది. దానిలో భాగంగా ముఖ్య మైన ప్రధాన కూడాళ్ళ ను ముందుగా గుర్తించి ప్రధాన రహదారి పై ఈ సిగ్నల్స్ ఏర్పాటు వలన ప్రమాదాలు జరగడం తగ్గుతుంది ట్రాఫిక్ రేగ్యులైజేషణ్, ట్రాఫిక్ మేనేజ్మెంట్ కు ఉపయోగపడుతుంది అని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు వలన ప్రమాదాల నివారణ, అధిక వేగంగా ప్రయాణం చేసేవారిని నియంత్రణ చేయవచ్చు అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు తో ప్రమాదాలు తగ్గుముఖం పడుతాయి.ట్రాఫిక్ సమస్యలు తీరుతాయి అన్నారు.ముఖ్యంగా జాతీయ రహదారులపై వేగాన్ని నియంత్రించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది .జాతీయ రహదారులపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసే అవకాశం లేదని అందువల్ల దానికి ప్రత్యామ్నాయంగా తీసుకోవాల్సిన చర్యలను , స్పీడ్ బ్రేకర్స్, యాక్సిడెంట్స్ ప్రోన్ ఏరియాల వద్ద హెచ్చరికలు, సూచనలు చేసే బోర్డులను రేడియం స్టిక్కరింగ్ తో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా సూర్యాపేట పట్టణ ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ వరల్డ్ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫోటోఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, ముఖ్యఅతిథిగా హాజరై స్నేహానిలయంలో పండ్లు పంపిణీ చేసి మాట్లాడడం జరిగింది.185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లక్ష్మీ దుర్గ ఫోటో స్టూడియో ఆవరణలో పట్టణ అధ్యక్షులు కొక్కు శేఖర్ జెండా ఆవిష్కరించి ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగాం క్రాస్ రోడ్ లోని గాంధీనగర్ వద్ద గల స్నేహానిలయం నందు మానసిక వికలాంగులు, అనాథలకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ మిత్రులందరితో కలిసి మానసిక వికలాంగులతో ఫోటోగ్రఫీ వేడుకలు నిర్వహించుకోవడం చాలా హర్షనీయం గర్వించదగ్గ విషయం అన్నారు ఫోటోగ్రఫీ మిత్రులందం కలిసి ఐక్యంగా యూనియన్ సమస్యలను పరిష్కరించుకొని పలు రకాల సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా చేయాలని తెలిపారు జిల్లా అధ్యక్షులు లాలు మాట్లాడుతూ అందరూ ఐక్యతతో ఉండాలని,పట్టణ అధ్యక్షులు కోకు శేఖర్ మాట్లాడుతూ మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతనంగా తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు కూకుంట్ల లాలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుణగంటి సురేష్, పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్, ప్రధాన కార్యదర్శి కూకుంట్ల శంకర్, కోశాధికారి రాపర్తి మహేష్ గౌడ్, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ హరినాధ చారి, కొచ్చర్ల రవి, సాయి రెడ్డి, దుర్గారావు, నజీర్ బాయ్, మాధురి నగేష్, ఆర్ఆర్ ల్యాబ్ శేఖర్, గాయత్రి స్టూడియో లక్ష్మీనారాయణ, బోసు , మిక్సింగ్ పాష, ఓంకార్ రెడ్డి, రాము, వెలుగు శీను, నాగార్జున, యశ్పాల్ రెడ్డి , శ్రీకాంత్,ప్రభు , గణేష్, ఏషాల శ్రీను , మధు, నరేష్, వీరబాబు, సురేష్, శంకర్ రెడ్డి, నసీం, ముజీద్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాపకాలను పది కాలాలపాటు గుర్తుండేలా చేసేది ఫోటోగ్రఫీ.

ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు.
ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని 320 జి జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు సూచన మేరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని పూసాల రోడ్డులో "ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ" వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఫోటోగ్రాఫర్లకు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ...1839 సంవత్సరంలో జోసెఫ్ నైపర్ – లూయిస్ డాగురె అనే ఇద్దరు వ్యక్తులు మొదటిసారి కెమెరాను సృష్టించి ఫ్రెంచి ప్రభుత్వం పేటెంట్లను స్వీకరించిన సందర్భంగా ప్రతి ఏటా ఆగస్టు 19 న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నారని, ఒక ఛాయాచిత్రం అనేక విషయాలను వెలువరిస్తుందని, సాధారణ ఛాయాచిత్రాన్ని కూడా ఒక నైపుణ్యమైన ఫోటోగ్రాఫర్ అసాధారణమైన అద్భుతమైన చిత్రంగా మలిచి ఎంతోమంది హృదయాలను ప్రభావితం చేస్తారని అంతే కాకుండా కొన్ని సెకండ్ల పాటు మనం చూసే ఛాయాచిత్రం కెమెరా వెనక ఒక ఫోటోగ్రాఫర్ కళ్ళు కొన్ని గంటలపాటు ఎంతో శ్రమించి, ప్రాణాలను సైతం పణంగా పెట్టి చిత్రీకరిస్తారని అలాంటి వారిలో కొందరు ఫోటోగ్రఫీని జీవనాధారంగా చేసుకుని ఎంతోమంది వ్యక్తుల ఛాయాచిత్రాలను తీస్తూ.. వారి జ్ఞాపకాలను పది కాలాలపాటు గుర్తుండి పోయేలా చేస్తారని, సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న ఫోటోగ్రఫీ మిత్రులకు అలాగే జాతీయ ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డు గ్రహీత గంధం రాజేష్ ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్ పూర్వ అధ్యక్షులు దీకొండ భూమేష్ కుమార్, పిట్టల వెంకటేశం, రాయల్ల నవీన్, ఫోటోగ్రఫీ మిత్రులు కోడూరి సతీష్ కుమార్ పూసాల రామకృష్ణ, బిట్ల రమేష్, ఎల్లే రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్షునిపై దాడిని ఖండిస్తున్న బిజెపి నాయకులు

## ప్రజా గొంతుక గండీడ్ ఆగస్టు 19



పుడూరు మండల అధ్యక్షుడు రాఘవేందర్ పై దాడిని ఖండిస్తూ గండీడ్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఓ వ్యక్తి మన్నెగూడ నుంచి పూడూరు వరకు ఇద్దరు కానిస్టేబుళ్లు ఒక హోంగార్డు ఓ వ్యక్తి తన వెహికిల్ లో ఎక్కించుకొని రాఘవేందర్ ను హత్య చేయడానికి సహకరించిన కానిస్టేబుల్ లను హోంగార్డును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది హత్య యత్నానికి పాల్పడడం జరిగింది ఓ వ్యక్తి ఏ పార్టీ ఎమ్మెల్యే అధికారంలో ఉంటే వారికి అనుచరుడిగా పనిచేస్తూ దళితుల భూములను లమేడి పట్టా భూములను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి చూస్తాడు బిజెపి మండల అధ్యక్షుడు రాఘవేందర్ కలెక్టర్ కు మరియు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సందర్భంగా అతనిపై దాడి చేయడం జరిగింది. శంకర్ నాయక్ మాట్లాడుతూ ఖబర్దార్ బిడ్డ నీ ఆటలు సాగనివ్వము కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే 20 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది సెంట్రల్ లో బిజెపి గవర్నమెంట్ ఉంది రాబోయే కాలంలో బీజేపీ అధికారంలోకి వస్తుంది పోలీసులను ఎస్ఐ సిఐలను హెచ్చరిస్తూ కాంగ్రెస్ నాయకులకు అండగా నిలిస్తే భవిష్యత్తులో పెద్ద ఉద్యమం చేయడం జరుగుతుది హెచ్చరించడం జరిగింది

ఈ కార్యక్రమంలో. అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్. బిజెపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి. జనరల్ సెక్రటరీ కుడుముల రాజు. యువ మోర్చా అధ్యక్షులు రవీందర్. కిసాన్ మోర్చా అధ్యక్షులు సంటైం వెంకటయ్య. బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సోదరభావానికి ప్రతీక రక్షా బంధన్.





కమీషనరేట్ లో రాఖీ పండుగ వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్/రామగుండం

రాఖి పండుగ సందర్భంగా ప్రజాపిత బ్రమ్మ కుమారిస్ ఇష్వారియ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో రామగుండము పోలీస్ కమీషనరేట్ లో పోలీస్ వారికీ రాఖి కట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ కు బ్రమ్మకుమారి పద్మ రాఖీ కట్టారు. బ్రమ్మ కుమారి పద్మ మాట్లాడుతూ.. అనురాగం, అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్ అనురాగం,ఆప్యాయత,అనుబంధాలను పంచేదే రాఖీ పండుగ అని ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలూ పనిచేసే పోలీసుల, వారి కుటుంబాలు సుఖ సంతోషాలతో జీవించాలని పేర్కొన్నారు. జ్ఞానం, పవిత్రత, శాంతి, ప్రేమ, సంతోషాలతో మనుషులు జీవించాలన్నారు. సిపి మాట్లాడుతూ, సోదరీసోదరుల అనుబంధానికి గుర్తు రక్షాబంధన్ అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా రామగుండం కమిషనర్ కు వచ్చి సమాజంలోని అన్ని అందరికీ రక్షణ కల్పించే పోలీసు వారికి దైవ శక్తి రక్షణ ఉండాలని పోలీస్ వారి గురించి ఒక మంచి ఉద్దేశంతో ఇక్కడికి వచ్చిన అందరికి రాఖీలు కట్టిన బ్రహ్మకుమారిలకు సిపి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, కన్న మధు , మల్లేషం, శ్రీనివాస్, బ్రహ్మకుమారీలు కీర్తి, సరోజన ,హరీష్ లు పాల్గొన్నారు.

# చల్ల మండలంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంసందర్భంగా పాత చర్ల రఘు థియేటర్ రోడ్డు లో శ్రీరామ స్టూడియో ప్రాంగణంలో ఫోటోవీడియోఅసోసియేషన్ ఆధ్వర్యంలో లూయిస్ డాగ్ రే చిత్రపటానికి పూలమాలవేసి,ఘనంగా,నివాళులుఅర్పించారు.ఈకార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొని కార్యక్రమాన్నివిజయవంతం చేశారు.



# శ్రీ శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం అభివృద్ధికి 50 వేల 116 రూపాయలు విరాళం అందజేసిన దాత

కేటి బాబురావు జ్ఞాపకార్థం, సతీమణి క్షీరసాగర్ సరోజిని



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లో ని ఖాశీంపేట లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం అభివృద్ధికి సూర్యాపేట పట్టణానికి చెందిన క్షీరసాగర్ సరోజిని భర్త కేటి బాబురావు జ్ఞాపకార్థం 50 వేల 116 రూపాయల విరాళాన్ని సోమవారం దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి విరాళాన్ని అందజేయడం హర్షణీయమని భగవంతుని ఆశీస్సులతో వారి కుటుంబానికి ఆయుర్ ఆరోగ్యాలు కల్గాలని ఆకాంక్షించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పౌర్ణమిని పురస్కరించుకొని అనఘాష్టమి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణనంద దత్తగురుస్వామి, జాదవ్ సురేష్, రేగట్టె లింగయ్య, ఐతరాజు లింగయ్య, నీరుడు వెంకటరత్నం రాజ్యం, రేగట్టె సత్యనారాయణ, నీల వెంకట్రావ్, మోర్తాల లింగమ్మ, ఐతరాజు పాపయ్య, సిరపంగి సహదేవుడు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గోమాతాలో మా అమ్మ నాన్నను చూసుకుంటాము. తుమ్మ రాజ్ కుమార్.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్




రాఖీ పౌర్ణమి, రక్షాబంధన్ సందర్భంగా సుల్తానాబాద్ కు చెందిన యువ సంకల్ప ఫౌండేషన్ కుటుంబ సభ్యులు ఈసారి ప్రజల్లో ఓ కొత్తదనాన్ని తీసుకురావాలని సంకల్పంతోటి ఆంధ్రప్రదేశ్ సురభి గోశాల నుండి గోమయం ,ఆవు పేడతో తయారుచేసిన ప్రత్యేక రాఖీలను తెప్పించి రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , గోమాతలో 33 వేల దేవతలు ఉంటారని హిందువులకు ఆరాధ్య దైవం అని ఆ దేవుల ఆశీస్సులు మా కుటుంబ సభ్యుల మీద ఉండాలని గోపేడా తో తయారుచేసిన రాఖీలను తెప్పించి కట్టడం వల్ల అంతా గోమయం అవుతుందని, అష్టైశ్వర్యాలు, ఆరోగ్యంగా ఉంటాయన్న నమ్మకంతో ఈసారి ప్రత్యేకంగా ఆవు పేడ తోటి తయారుచేసిన రాఖీలను తెప్పించి కట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మ నిశాంత్ , మౌనిక- ఆంజనేయులు , తుమ్మ ధనుష,మోర మంజుల- మనోహర్ మంచికట్ల సరిత- శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు..

## పేటలో ఘనంగా సంతోషిమాత జన్మదిన వేడుకలు

ప్రత్యేక క పూజలు చేసిన మహిళలు, భక్తులు
బంగారు కంటాహారం అమ్మవారికి అలంకరించిన ఆలయ కమిటీ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోషిమాత జన్మదినం సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ అమ్మవారికి తెల్లవారుజామున 108 కలశముఅభిషేకం నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు బ్రాహ్మండ్లపల్లి బాలచంద్రుడు తరంగిణిలు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాఖీ ఉత్సవం నిర్వహించి భక్తుల సహకారంతో తయారు చేయించిన బంగారు కంఠ హారాన్ని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకున్నారు. సంతోషిమాతకు ఉద్యాపన వ్రతం, వడిబియ్యం, మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని- వెన్నెల్లో పారాయనం, నామకరణ మహోత్సవం, పవలింపు సేవ కార్యక్రమాలు నిర్వహించి మూడు రోజులుగా జరుగుతున్న జన్మదిన వేడుకలను పరిసమాప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశంగుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, దేవాలయ కమిటీ సభ్యులు కొత్తా మల్లికార్జున్,పబ్బా ప్రకాశ రావు, దేవరశెట్టి సోమయ్య, యామ వెంకటేశ్వర్లు, బెలిదె అశోక్, గోపారపురాజు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవి దత్తు, సంతోష్, దేవాలయ సహాయఅర్చకులు భట్టారం వంశీకృష్ణశర్మ,కనక రత్నం దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో జర్నలిస్ట్ కు సన్మానం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ మేనేజింగ్ డైరెక్టర్ కల్లేపల్లి నరేష్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ఉయ్యాల నర్సయ్య గౌడ్ ను మర్యాదపూర్వకంగా సోమవారం ఆసుపత్రిలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు అనుగుణంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు వైద్యసేవలు అందించాలని ఆకాంక్షించారు. పట్టణంలో గత కొన్నేళ్ళుగా పట్టణంలో రక్త పరీక్షల ల్యాబ్ ను నిర్వహిస్తూ స్వయంకృషితో ఎదగాలనే పట్టుదలతో ఆస్పత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.

# రుణమాఫీ హర్షం...

బొంరెడ్డిపల్లి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డికి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
గ్రామ అధ్యక్షులు నల్లమల్ల మొగులయ్య



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని బొంరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నల్లమల్ల మొగులయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మరియు రామ్మోహన్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత పది సంవత్సరాలు కెసిఆర్ ప్రభుత్వం లక్ష రూపాయలు కూడా రైతులకు మాఫి చేయలేక పోవడం సిగ్గు చేటు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఏకాకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం చాలా అభినందనియం అన్నారు.అంతే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,రెండు వందల యునిట్ల వరకు ఉచిత కరెంటు, ఐదు వందలకు గ్యాస్ సిలిండర్, ఇలా ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలకే ఇన్ని కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమైని తెలిజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుగ్గయ్య, మాజీ సర్పంచ్ తనయుడు మరియు దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు కృష్ణయ్య,కమిటీ సభ్యులు వాటర్ మాన్ వెంకటయ్య,డీజే దస్తయ్య, నరసింహా రెడ్డి,బొక్క రవి,ఒక్క నరేష్,పుట్టి కేశవులు,దండు బాలయ్య,పుట్టి శ్రీశైలం,శ్రీనివాస్, బొక్క మొగులయ్య,బచ్చయ్య, హనుమంతు,నర్సింలు,రమేష్, రాఘవేందర్,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అందరికి రుణమాఫీ వర్తింప చేయాలి

మునుగోడు కంటెస్టెంట్ ఎమ్మెల్యే మెగావత్ చందనాయక్



ప్రజా గొంతుక/మర్రిగూడ: రాష్ట్రంలో కొంత మంది రైతులకు మాత్రమే రుణమాఫీ పూర్తయిందని, రుణమాఫీ కానీ రైతులు బ్యాంక్ అధికారులను అడిగితే మాకు సంబంధం లేదు వెళ్లి ముఖ్యమంత్రిని అడుగుపోండి అని బెదిరిస్తున్నారు. కావున రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని,బ్యాంకు అధికారులు రుణమాఫీ పట్ల సంబంధిత అధికారులు స్పందించి రుణమాఫీ కానీ రైతులను గుర్తించి రైతులకి న్యాయం చేయాలనీ మునుగోడు కంటెస్టెంట్ ఎమ్మెల్యే మేగవత్ చందు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ నిజమైన రైతులకి న్యాయం జరగట్లేదని, కాల పరిమితిలో రుణాలు తీసుకున్న మాఫి కావడం లేదని వాపోయారు. ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని వేయి కండ్లతో రైతులు ఎదురుచున్నారు.కానీ వాళ్ళ కల ఆవిరి అయిపోయింది అని 2017 కంటే ముందు తీసుకున్న రుణమాఫీలు గత కేసిఆర్ ప్రభుత్వం చేయలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తెనన్న తీసుకున్న రుణాలు మాఫి అవుతుందని ఆశ పెట్టుకున్న రైతులు 2018 కంటే ముందు తీసుకున్న రుణలు మాపీ కావని చెప్పడంతో కన్నీరు మున్నీరు అవుతున్నారు. కాల పరిమితిలో ఉన్నా కూడా రుణాలు మాఫి కావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. త్వరలోనే అర్హులైన రైతులకి వెంటనే రుణమాఫి చేయాలనీ లేనియెడల ప్రజా భవన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వెలసిన మావోయిస్టు వ్యతిరేక కరపత్రాలు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం : ఆదివాసుల మనుగడకే ముప్పు తలపడుతున్న మావోయిస్టులను తరిమికొడదాం.. అనీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసి యువజన సంఘం పేరిట మండలంలోని పెద్దనలబల్లి, పెద్ద బండిరేవ్ గ్రామ ప్రధాన కూడలిలో సోమవారం మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు వెలిశాయి. ఈ కరపత్రాలలో మావోయిస్టుల అరాచకాలు ఆపాలని వారి వల్ల అమాయక ఆదివాసులు ప్రాణాలు కోల్పోతున్నారని, వెంకటాపురం మండలం చొక్కాల గ్రామానికి చెందిన మహిళ మందు పాత్ర పేలి తీవ్ర గాయాలైన సంఘటన మరువకముందే సుక్మా జిల్లా దబ్బ మరక గ్రామం మరో ఆదివాసి మహిళ పశువుల కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోయిందని తెలిపారు. ఆదివాసి ప్రజలకు మావోయిస్టులకు ఎటువంటి ఉపయోగం లేదని, ఆదివాసుల అభివృద్ధిని అడ్డుకుంటున్న మావోయిస్టు ఆదివాసి ఎటువంటి ఉపయోగం లేదని ప్రజలు ఒకసారి ఆలోచించుకోవాలని విమర్శించారు. పోరాటాలంటే అమాయక ప్రజలను ప్రాణాలు పొట్టలో పెట్టుకోవడం కాదని, మావోయిస్టు పార్టీలో అక్రమ దందా దోపిడి తయారైందని కరపత్రాల్లో తెలిపారు.నిజ నిర్ధారణ పేరుతో ఆందోళన చేసే ప్రజా సంఘాలు ఆదివాసి హక్కుల సంఘాలు నోరు తెరిచి తోటి ఆదివాసులకు అండగా నిలవాలని భద్రాది కొత్తగూడెం జిల్లా ఆదివాసి యువజన సంఘం పేరిట కరపత్రాలలో సూచించారు.

## నస్పూర్ మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్ బేర సత్యనారాయణ పై కఠిన చర్యలు తీసుకోవాలి

బాధితులు సీసీసీ కార్నర్ వద్ద రాస్తారోకో
సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్ మరియు మద్దతు దారులు
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల నియోజకవర్గం / నస్పూర్:



నస్పూర్ మున్సిపాలిటికి చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ బేర సత్యనారాయణ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.... బాధితులు సీసీసీ కార్నర్ లో రాస్తారోకో చేశారు. సోమవారం ఉదయం బేర సత్యనారాయణ వలన అనేక విధాలుగా నష్టపోయిన బాధితులు స్వచ్ఛందంగా బయటకు వచ్చి రాస్తారోకో చేశారు. ఆందోళన కారులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంఘీభావం ప్రకటించారు. ఆందోళన కారుల రాస్తారోకో తో మంచిర్యాల, శ్రీరాంపూర్ వైపు వెళ్లే వాహనాలు ఇరువైపులా పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి. బేర సత్యనారాయణ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సత్యనారాయణ ను నస్పూర్ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కోడి కత్తి డ్రామా ఆడి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును, పోలీస్ అధికారులను బద్ నామ్ చేసేందుకు ప్రయత్నం చేశాడని బాధితులు ఆరోపించారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్ సీసీసీ కార్నర్ కు చేరుకున్నారు. బాధితులతో చర్చలు జరిపారు. బాధితుల పేర్లు ప్రింటింగ్ ప్రెస్ అంజయ్య, రొడ్డ రాజేశం, సందేల శశి కుమార్, జాడి శ్రీనివాస్, చింతల రామానుజం, శివరామయ్య, చిలువేరు శ్రీనివాస్, చిలువేరు కిరణ్, తిప్పని భీమయ్య. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీసీపీ హామీ ఇచ్చారు. అనంతరం బాధితులు మీడియాతో మాట్లాడుతూ, బేర సత్యనారాయణ ఆంధ్రలో మాజీ ముఖ్యమంత్రి జగన్ కోడి కత్తి డ్రామాల ఉందని ఆరోపించారు. రాంనగర్, 89 సర్వే నంబర్ లో భూకబ్జాలు చేయలేదా అని ప్రశ్నించారు. సత్యనారాయణ బాధితులు అనేక మంది ఉన్నారని తెలిపారు. సత్యనారాయణ పై పోలీసులు చర్యలు తీసుకోవాలని, అతన్ని నస్పూర్ మున్సిపాలిటీ నుంచి బహిష్కరించాలని కోరారు.

## గండీడ్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో నీటి కష్టాలు




ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ ఆగస్టు 18

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని రెడ్డిపల్లి లో నీటి ఎద్దడి నెలకొంది రెండు మూడు నెలలుగా నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే. గ్రామానికి నీటి సరఫరా చేసే బోరు సల్కర్ పేట్ సబ్ స్టేషన్ సమీపంలో ఉంది. మహబూబ్ నగర్బిచించోలి రోడ్డు విస్తరణలో భాగంగా గ్రామానికి సరఫరా చేసే పైప్ లైన్ పలిగిపోయింది. విషయాన్ని గ్రామస్తులు నేషనల్ హైవే వాళ్ళ దృష్టికి తీసుకెళ్లారు. అయితే వాళ్లు ఈరోజు రేపు అంటూ కాలయాపన చేస్తూ వచ్చారు ఈ క్రమంలో చేసేది లేక ట్యాంకర్లతో నీటిని గ్రామానికి సరఫరా చేస్తూ వచ్చారు అయితే గత నాలుగు రోజులు అది కూడా లేకపోవడంతో గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. పొలాల వద్ద తెచ్చుకోవడం తోపాటు కొంతమంది ఫిల్టర్ నీటిని కొనుక్కొని వాడుకుంటున్నట్లు పేర్కొంటున్నారు. కార్యదర్శికి ఎంపిటిఓకు వివరించిన తమ గూడు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్లైన్ మర్మతులు చేసి నీటి సమస్య లేకుండా కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి రమేష్ ను వివరణ కోరగా పైప్ లైన్ డ్యామేజీ అయిన విషయం నేషనల్ హైవే అధికారులు. కాంట్రాక్టర్ల దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీంతో పాటు ఎంపీడీఓకు లిఖితపూర్వకంగా ఇచ్చామని పేర్కొన్నారు. రెండు మూడు రోజులుగా వారిని ఒత్తిడి చేయడంతో సోమవారం వచ్చి మరవతులు చేస్తామని వివరించారు



## జీవితంపై విరక్తి చెంది యువకుడి ఆత్మహత్య.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన సముద్రాల రమేష్ (30) అనే యువకుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆబాది జమ్మికుంటకు చెందిన రజితను మొగుళ్లపల్లి మండలం పాత ఇసిపేట గ్రామానికి చెందిన సముద్రాల రమేష్ కు 7 సంవత్సరాల క్రితం ఇచ్చి వివాహం చేయగా వారికి ఒక బాబు ఒక పాప ఉన్నారు. అయినప్పటికీ మృతుడు రమేష్ బ్రతుకుతెరువు కొరకు అత్తవారి ఇల్లు అయినా ఆబాది జమ్మికుంటలో ఒక ఇల్లు అద్దెకు తీసుకొని జీవిస్తున్నాడు. గత వారం రోజులుగా అధికంగా మద్యం సేవించి భార్యను చిత్రహింసలు పెట్టగా అది భరించలేని రజిత గ్రామంలోని తన తల్లివారింటికి వెళ్ళగా మద్యానికి బానిసైన రమేష్ జీవితం పై విరక్తి చెంది అధివారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## హిందూ సంఘాల ఐక్య వేదిక ర్యాలీ నీ విజయవంతం చేయండి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసన గా భారత దేశ వ్యాప్తంగా ఈ నెల 21 బుదవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నుండి సాయంత్రం 4 గంటలకు జరుగు హిందూ సంఘాల ఐక్యవేదిక ర్యాలీ లో ప్రతి ఒక్క హిందూ బందువు పాల్గొని సంఘి బావం తెలుపాలని హిందూ సంఘాల ఐక్య వేదిక నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వృద్ధురాలపై హత్యాయతనం కు పాల్పడ్డ చేరదీసిన కొడుకు



ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఆగస్టు 19

మంథని మండలం కన్నాల గ్రామంలో ఇద్దరి ఒంటరి మహిళలపై ఆస్తికోసం దాడికి దిగిన సదురు వ్యక్తి,ఆయన పుత్రరత్నం.వివరాల్లోకి వెళితే మంథని మండలం కన్నాల ముస్కుల గోపాల్ రెడ్డి కమలమ్మ,పుష్పమ్మ దంపతులకు పిల్లలు లేకపోవడంతో వారి దగ్గర బంధువులైన ఇద్దరిని పిల్లలను చేరదీసి పెంచిపెద్ద చేశారు అందులో చేరదీసిన ఒక ప్రబుద్ధుడు విలాసాలకు వ్యసనాలకు బానిసై చేరదీసిన తల్లిదండ్రులను హింసిస్తుండేవాడు. అప్పటికి అతనికి కరీంనగర్లో మూడు కోట్ల విలువైన భవనం మరియు సింగరేణి భూ సేకరణ ద్వారా వచ్చిన నష్టపరిహారం 30 లక్షలు కన్నాల గ్రామంలోని 10 ఎకరాల వ్యవసాయ భూమిని ఇచ్చిన సంతృప్తి లేని వ్యక్తి వాటన్నిటిని అమ్ముకొని ఇంకా ఆస్తి కావాలని చాలా రోజులుగా చేరదీసినవారు కమలమ్మ పుష్పమ్మలను ఆయనా అతని కొడుకు ఇద్దరు వ్యక్తిగతంగా మానసికంగా గత కొంతకాలంగా హింసిస్తున్నారు. సదరు ప్రబుద్ధుడు వ్యసనాలకు బానిసై ఆయన కన్నతండ్రి తో పాటు ముగ్గురు అన్నదమ్ములతో పాటు వచ్చిన ఆస్తిని పంచుకని ఆయన ఆయన కొడుకు ఇద్దరు వ్యసనాలకు బానిసై అమ్ముకున్నారు అటు కన్న తండ్రి ఇచ్చిన ఆస్తి కరిగిపోయింది ఇటు చేరదీసిన వారు ఇచ్చిన ఆస్తి కరిగిపోవడంతో గత కొన్ని రోజులుగా సదరు ప్రబుద్ధుడు ఆయన కొడుకు చీర తీసిన తల్లిదండ్రులైన గోపాల్ రెడ్డి చనిపోగా వారి భార్యలైన కమలమ్మ పుష్పమ్మలను గత కొన్ని రోజులుగా వేధిస్తున్నారు . సోమవారం మధ్యాహ్నం ప్రాంతంలో సదరు వ్యక్తి ఆయన కొడుకు ఇద్దరూ ఇంటిపై దాడి చేసి ఇంట్లో ఉన్న వస్తువులను ధ్వంసం చేసి వారిని హతమార్చే ప్రయత్నం చేసినారు. స్థానికులు సాయంతో పోలీస్ స్టేషన్ చేరుకొని పోలీసులకు కంప్లైంట్ చేసినారు

## ఆత్మీయం.. అనుబంధం





అన్నకు రాఖీ కట్టిన చెల్లెలు
ఘనంగా మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

భారతీయ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే రక్షాబంధన్ వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆడపడుచులు పుట్టింటికి చేరుకుని తమ సోదరులకు ప్రేమతో, కలకాలం సంతోషంగా జీవించాలని ఆకాంక్షిస్తూ రాఖీలు కట్టి దీవించారు. దీనికి ప్రతిగా సోదరులు నూతన వస్త్రాలు, బహుమతులను కానుకగా అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులంతా సమీప ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు చెల్లించుకున్నారు...

## ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరాం ఎంపిక పట్ల హర్షం

/ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి ఎండి ఖలీల్
ప్రజా గొంతు న్యూస్/చౌటుప్పల్



తెలంగాణ ఉద్యమ నేత,జేఏసీ రాష్ట్ర కన్వీనర్,తెలంగాణ ఉద్యమకారులను ఏకం చేసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపిన ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ఎంపిక కావడం పట్ల,తెలంగాణ ఉద్యమకారుడికి దక్కిన గౌరవ మని ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరాం ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి ఎం డి ఖలీల్.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం కు ఎండి ఖలీల్ శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రొఫెసర్ కోదండరాం కు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ద్వార అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.తెలంగాణ ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ద్వార విజ్ఞప్తి చేస్తు తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు కూడా వెంటనే అమలు చేయాలని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు.

## రుణమాఫీ కాని రైతులు అధైర్య పడవద్దు



ప్రతిపక్ష నాయకుల మాటలు వినోద్దు
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ లో 2లక్షలు రుణమాఫీ కానీ రైతులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతులకు మన ప్రభుత్వం 4వ విడతలో మరో అవకాశం ఇచ్చిందని పరిగి ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతోపైన తెలిపిన పారం నింపి మీ యొక్క పాస్ బుక్ జిరాక్స్ బ్యాంకు స్టేట్మెంట్ ఆధార్ కార్డు జతపరిచి మండలంలోని వ్యవసాయ అధికారికి ఇవ్వాలని తెలిపారు.రుణమాఫీ కాలేదని రైతులు ఎవ్వరు అధైర్యపడవద్దని సూచించారు.

## మంథని మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఆగస్టు 19

మంథని మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దండు రమేష్ ప్రధాన కార్యదర్శి జెట్టి శంకర్ కోశాధికారి నాగేల్లి మహేష్ ప్రచార కార్యదర్శి గంట ప్రశాంత్ మాజీ అధ్యక్షులు ఎన్నో దేవేందర్ సీనియర్ ఫోటోగ్రాఫర్ గంధం నగేష్ , సాయి, అఖిల్, రాకేష్, నిఖిల్, తదితరులు పాల్గొనడం జరిగింది అదేవిధంగా ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఫోటోగ్రఫీలో అంతర్జాతీయ అవార్డు పొందిన తూర్పాటి సత్యనారాయణ కు మంత్రి మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

## రాఖీ పౌర్ణమి సంబరాలు జరుపుకున్న కృష్ణ కాలనీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్



ప్రజా గొంతుక న్యూస్ / మంచిర్యాల నియోజకవర్గం /నస్పూర్:

మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ లోని మూడు, నాలుగువ వార్డులైన కృష్ణ కాలనీ ఆటో యూనియన్ ఆఫీస్ వద్ద రాఖీ సంబరాలు జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని కృష్ణ కాలనీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మహిళ సోదరిల చే ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ కు రాఖీలు కట్టించి రాఖీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నస్పూర్ మండల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు రాగిడిరాజు మాట్లాడుతూ.... మహిళలు ఒంటరిగా ఆటో డ్రైవర్లను నమ్మి ఆటో లో వెళుతున్నప్పుడు వాళ్లే తమకు సోదరులుగా రక్షణ కలిగిస్తారని తెలియజేయడానికి ఈ రాఖీ పండుగ నిదర్శనం అని, కృష్ణ కాలనీ ఆటో డ్రైవర్లు ఎప్పుడు సోదర భావంతో మెలుగుతారని ఆయన తెలియజేశారు. నస్పూర్ మండలంలో ఉన్న అక్కాచెల్లెళ్ల అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ కాలనీ ఆటో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్. భోగే సమ్మయ్య, కోశాధికారి బొబ్బల కుమార్, ఆటో యూనియన్ నాయకులు పెనుగొండ శేఖర్, ఇస్మాయిల్, వెంకటేష్, శ్రీను, సంపత్, కటకం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా విద్యార్థినుల మధ్య రాఖీ పండుగను జరుపుకున్న కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి

మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారు

ప్రజా గొంతుకున్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో విద్యార్థుల మధ్య రాఖీ పండుగను జరుపుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఆయన మాట్లాడుతూమీ తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.మీరు బాగా చదువుకోవాలని, పాఠశాల సిబ్బంది ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి.నేను పరిష్కరిస్తా నేనే కాదు నా వెంట ఉన్న ప్రజాప్రతినిధులు మీకోసం మీ పాఠశాల అభివృద్ధి కోసం పని చేస్తాం. మీరు కష్టపడి చదువుకోండికస్తూరిబా పాఠశాల ముందు రాత్రి వేళలో ఆకతాయిల వల్ల ఇబ్బందిగా ఉన్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన సిబ్బంది.వెంటనే సిఐని పిలిచి చర్యలు తీసుకోవాలని ఆదేశం. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా వాల్ రైటింగ్ రాయించాలని మున్సిపల్ చైర్మన్ కి సూచన చేశారు.బాలికల భవిష్యత్తు గురించి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. తమ పాఠశాలకు వచ్చిన శాసనసభ్యులకు ఘన స్వాగతం పలికారు బాలికలు.ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి గారికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థినులు, కళాశాల మహిళా సిబ్బంది.అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు.విద్యార్థులతోపాటు ఎమ్మెల్యే కు రాఖీలు కట్టిన స్థానిక మహిళలు.తెలంగాణ గురుకుల పాఠశాల ను అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కస్తూరిబా బాలిక పాఠశాలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ అమ్మానాన్న మిమ్మల్ని వదిలి కష్టపడి చదివిపిస్తున్నారని వారి ఆశయాలను నెరవేర్చి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. కస్తూరిబా పాఠశాలలో తరగతి గదులు, హాస్టల్ గదులు వేరువేరుగా నిర్మిస్తానని,డైనింగ్ హాల్ ఆడిటోరియం గ్రంథాలయం తో సహా సకల సదుపాయాలు ఉండేలా డ్రాయింగ్ సిద్ధం చేస్తామని తెలిపారు.మీ పాఠశాల అభివృద్ధి కోసం నేనే కాదు నాతో పాటు పనిచేసే ప్రజా ప్రతినిధులు అందరూ సహకరిస్తారని,దాంట్లో భాగంగానే ఇక్కడికి వచ్చిన సందర్భంగా మా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు.పిల్లల భవిష్యత్తు గురించి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నదని. ప్రభుత్వం తోనే కాకుండా నియోజకవర్గంలో విద్యను ప్రోత్సహించడానికి నూతన భవనాలు నిర్మించడానికి పారిశ్రామికవేత్తల ద్వారా నిధులు సమీకరించి,సి ఎస్ ఆర్ నిధుల ద్వారా విద్యను బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. కస్తూరిబా సిబ్బంది మాట్లాడుతూ కష్టకాలంలో మమ్మల్ని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదుకున్నాడని అన్నారు. పాఠశాలను అభివృద్ధి చేస్తానని మాట ఇస్తున్న సందర్భంలో రాజగోపాల్ రెడ్డి కష్టకాలంలో మమ్మల్ని ఆదుకున్నాడని అడిగిన వెంటనే నీటి సమస్యను పరిష్కరించడమే కాకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయించి, పెయింటింగ్ వేయించారని కస్తూర్బా సిబ్బంది రాజగోపాల్ రెడ్డి కి గుర్తు చేశారు.ఈ కస్తూరిబా పాఠశాల ఎమ్మెల్యే కి ఎంతో రుణపడి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.ముఖ్యంగా రాత్రి వేళలో పాఠశాల ముందు ఆకతాయిల ఆగడాలు ఎక్కువయ్యాయని ఆ ఖాళీ స్థలాన్ని తమ పరిధిలోకి ఇవ్వాలని కోరగానే అక్కడే ఉన్న పోలీసులను పిలిచి ఆకతాయిల సమస్యను పరిష్కరించాలని. ఆ ఖాళీ స్థలాన్ని ఫెన్సింగ్ వేసి పాఠశాలకు అప్పగించాలని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుకు సూచించారు. కస్తూరిబా బాలికల పాఠశాలను సర్వతో ముఖాభివృద్ధి చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.

# మాజీ మంత్రి హరీష్ రావు చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్

ప్రజా గొంతుక/మర్రిగూడ: మండలంలోని సరంపేట గ్రామానికి చెందిన మెండ మల్లేష్ హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందిన అనంతరం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మాజీ మినిస్టర్ హరీష్ రావు చొరవతో రూ.13,500 వేల రూపాయల చెక్కును బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ చేతుల మీదగా మెండ మల్లేష్ కు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చెరుకు లింగం గౌడ్ మాట్లాడుతూ ఏం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు అండగా ఉపయోగ పడుతుందని లింగం గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో రావుల రమేష్ గౌడ్ పాల్గొన్నారు.



# పారిశుద్ధ సిబ్బందితో రక్షాబంధన్ పండుగను జరుపుకున్న మునిసిపల్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పురపాలక సంఘ కార్యాలయంలో మహిళా పారిశుద్ధ సిబ్బంది మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కు రాఖీలు కట్టి రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతి ఆడపడుచు తమ కుటుంబ సభ్యునిగా సోదర భావంగా చైర్మన్ వెన్ రెడ్డి రాజు ని భావించి రక్షాబంధన్ లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. మహిళా పరిశుద్ధ సిబ్బంది చైర్మన్ రాజుకు రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని చాటి చెప్పారు. మహిళా సిబ్బంది మొట్టమొదటిసారిగా చైర్మన్ రాజు కు రాఖీలు కట్టి ఆనందంతో పరవశించిపోయారు. పారిశుధ్య సిబ్బందికి చైర్మన్ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఒక కుటుంబ సభ్యునిగా వెన్నంటే ఉంటూ తోబుట్టువులుగా మహిళా పారిశుద్ధ సిబ్బంది రక్షాబంధన్ చేయడం అదృష్టంగా భావించానని అన్నారు .వారి ఆశీస్సులతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు భాగ్యం లభిస్తుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ మేనేజర్ లింగయ్య జవాన్ నరసింహ తదితరులు పాల్గొన్నారు

# కర్క నాగరాజు కు రాఖీ కట్టిన విజయారెడ్డి

కూకట్ పల్లి ఆగస్టు 19 ప్రజా గొంతుక



రాఖీ పండుగను పురస్కరించుకొని ఈరోజు టీపీసీసీ ప్రధానకార్యదర్శి, ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి పి.విజయారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు, అనంతరం విజయారెడ్డి కర్క నాగరాజుకు రాఖీ కట్టారు. విజయారెడ్డి అక్క ఆశీస్సులు తీసుకున్న కర్క నాగరాజు మాట్లాడుతూ సోదరుడు సోదరి మధ్య బంధం విడదీయరానిదని ఇది ప్రతి సంవత్సరం గడిచేకొద్దీ బలంగా పెరిగే ప్రేమతో వారి హృదయాలను బంధించే తంతు అని తోబుట్టువుల ప్రేమ ఉత్తమమైన ప్రేమ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వెంకన్న,శ్రీకాంత్ యాదవ్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులవైఖరిని,నిరసిస్తూ...

## సోమవారంకోర్టువిధులనుబహిష్కరించినఅలంపూర్,న్యాయవాదులు. అసోసియేషన్,అధ్యక్షుడు ఎం సురేష్ కుమార్.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.




తెలంగాణరాష్ట్రరాజధాని హైదరాబాద్ లోని కూకట్ పల్లి కోర్ట్ లో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న సంతోష్ అనే న్యాయవాది పట్ల పోలీసులు ప్రవర్తించిన సంఘటనను నిరసిస్తూ, తెలంగాణ న్యాయవాద ఫెడరేషన్ పిలుపుమేరకు అలంపూర్ అడ్వొకేట్ బార్,అసోసియేషన్,అధ్యక్షుడు మలిపెద్దిసురేష్ కుమార్ ఆధ్వర్యంలో, వారి కార్యాలయంలో న్యాయవాదులతోసోమవారం ఉదయం ప్రత్యేక సమావేశం నిర్వహించి న్యాయవాదులు ఎవరు కోర్ట్ విధులకు హాజరు కాకూడదనితీర్మానించడంజరిగిందని,బార్,అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్,కుమార్,ఒకపత్రికప్రకటనలో తెలిపారు.అనంతరంతీర్మానంకాపీనిజ్యుడీషియల్,మెజిస్ట్రేట్ఆఫ్,ఫస్ట్,క్లాస్,జూనియర్ సివిల్ జడ్జి(స్థానిక న్యాయమూర్తి)కమలాపురంకవితకు,అందచేసినట్లు అయన తెలిపారు.అనంతరం వారు కోర్టు ముందు న్యాయవాదుల ఐక్యతవర్ధిల్లాలనినినాదాలు చేశారు.ఈ,సందర్భంగాఅసోసియేషన్ అధ్యక్షుడు మలిపెద్ది సురేష్ కుమార్ మీడియాతోమాట్లాడుతూ, తెలంగాణలో గతప్రభుత్వంమాదిరిగానేన్యాయవాదులపట్లపోలీసులుఅనుచితంగాప్రవర్తిస్తున్నారని,రోజురోజుకుదాడులుపెరిగిపోతున్నాయని,ఎవరైనాన్యాయవాదులపై దాడులు జరిగినప్పుడుపోలీసులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని,అలాంటిదిపోలీసులున్యాయవాదులపై దాడులు చేస్తే వారిని కోర్టుకు లాగడం జరుగుతుందని కోర్టులో వీరి వైఖరిపై పిటిషన్ వేయడంజరుగుతుందని ఈసందర్భంగాపోలీసుల పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

# కోల్కత్తాలో ట్రైని డాక్టర్ పై జరిగిన అత్యాచారం మరియు హత్యకు నిరసనగా క్యాండిల్ ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ :



కోల్కత్తాలో ట్రైని డాక్టర్ మౌమిత ను హత్యాచారం మరియు హత్య చేసి చంపిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మరియు వెంటనే ఉరి తీయాలని విజయ డైరీ రాష్ట్ర కో కన్వీనర్ విరామల్ల రాజయ్య ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ లోని శివాజీ నగర్ లో ప్రతి గల్లీ గల్లీ తిరుగుతూ క్యాండిల్ ర్యాలీతో నిరసనలు చేపట్టారు వారు మాట్లాడుతూ పశ్చిమబెంగాల్లో ఇంత పెద్ద ఘోరం జరిగినా కూడా నిందితులపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వెంటనే మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఇలాంటి ఘటనను మళ్ళీ పునారావృత్తం కాకుండా చూడాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో గొల్ల మల్లేష్ రత్నం విజేష్ అశోక్ విత్తనాల రమేష్ రఘు దేవర కొండ శ్రీనివాస్ రమేష్ ఎల్కపల్లి శంకర్ రాజేందర్ మహిళా నాయకులు రేణుక దామోదర్ అనూష విజయ పాల్గొన్నారు

# అన్నా-చెల్లి అనురాగ బంధం రాఖి..



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రజా గొంతుక దినపత్రిక మండల రిపోర్టర్ ఘంటసాల పెంటయ్య ముద్దుల కూతురు చిన్నారి ప్రణీత తన ముద్దుల అన్నయ్య పార్థసారథికి రాఖీ కట్టి అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక,ప్రతిరూపం చాటుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి అనురాగం తండ్రి ఆప్యాయతలను కలబోసి పుట్టింటి మమకారాన్ని కురిపించి అన్నలో ప్రతి చెల్లి అమ్మా నాన్నల ప్రతిరూపాన్ని చూసుకుంటుందని అన్నారు.తన సోదరుడు కలకాలం సుఖసంతోషాలతో జీవించాలని కోటి దేవుళ్లను కోరుకుంటుంది చెల్లి.ఆ దేవతల దీవెనలన్నిటిని ఒక దారంలో పోగేసి తమ అందమైన అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి గుర్తుగా అన్న చేతికి రక్షబంధనంలా రాఖీ కట్టి మురిసిపోతుంది చెల్లి.ఓ అన్న తన చెల్లికి ఇచ్చే భరోసా తన అన్నయ్య జీవితం ఆనందమయం కావాలని ఓ చెల్లి నిండు మనసుతో కోరుకుంటూ.. పరస్పరం అన్నలో ఆనందాన్ని చూసుకునే తీయని వేడుకనే ఈ రాఖీ పండగ అని కొనియాడారు.

# మండల అధ్యక్షునిపై దాడిని ఖండిస్తున్న బిజెపి నాయకులు

**ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ ఆగస్టు 19**



పుదూరు మండల అధ్యక్షుడు రాఘవేందర్ పై దాడిని ఖండిస్తూ గండీడ్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కడమూరు ఆనందు అనే వ్యక్తి మన్నెగూడ నుంచి పూడూరు వరకు ఇద్దరు కానిస్టేబుళ్లు ఒక హెూంగార్డు కడమర ఆనంద్ తన వెహికిల్ లో ఎక్కించుకొని రాఘవేందర్ ను హత్య చేయడానికి సహకరించిన కానిస్టేబుల్ లను హెూంగార్డును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది హత్య యత్నానికి పాల్పడడం జరిగింది కడమూరు ఆనంద్ ఏ పార్టీ ఎమ్మెల్యే అధికారంలో ఉంటే వారికి అనుచరుడిగా పనిచేస్తూ దళితుల భూములను లమేడి పట్టా భూములను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి చూస్తాడు బిజెపి మండల అధ్యక్షుడు రాఘవేందర్ కలెక్టర్ కు మరియు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సందర్భంగా అతనిపై దాడి చేయడం జరిగింది. శంకర్ నాయక్ మాట్లాడుతూ ఖబర్దార్ బిడ్డ నీ ఆటలు సాగనివ్వము కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే 20 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది సెంట్రల్ లో బిజెపి గవర్నమెంట్ ఉంది రాబోయే కాలంలో బీజేపీ అధికారంలోకి వస్తుంది పోలీసులను ఎస్ఐ సిఐలను హెచ్చరిస్తూ కాంగ్రెస్ నాయకులకు అండగా నిలిస్తే భవిష్యత్తులో పెద్ద ఉద్యమం చేయడం జరుగుతుది హెచ్చరించడం జరిగిందిఈ కార్యక్రమంలో. అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్. బిజెపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి. జనరల్ సెక్రటరీ కుడుముల రాజు. యువ మోర్చా అధ్యక్షులు రవీందర్. కిసాన్ మోర్చా అధ్యక్షులు సంటైం వెంకటయ్య. బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఘనంగా రాఖీ వేడుకలు...

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా వేడుకలు జరిగాయి. అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, పెద్దపల్లి అంగన్వాడి కేంద్రం చిన్నారులు అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ కు రాఖీ కట్టి దీవెనలు అందుకున్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ, వెలకట్టలేని బంధాలను, అనుబంధాలను గుర్తు చేసేది రక్షాబంధన్ అని, ఈ రక్షా బంధన్ వేళ వయసుతో సంబంధం లేకుండా, బీద, గొప్ప అన్న బేధం లేకుండా సోదరులు చల్లగా ఉండాలనీ సోదరీమణులు అందరూ తమ సోదరులకు రాఖీ కట్టి పండుగలా జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, అంగన్వాడి చిన్నారులు, టీచర్ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్నా చెల్లెలు అనుబంధం, అనురాగాలను తెలిపే ప్రత్యేక పండగ రక్షాబంధన్ ::

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఎకో ఫ్రెండ్లీ రాఖీలను ఉపయోగించాలి.

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.**



ములుగు ఆగస్టు 19: జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలసదనం బాలలతో ఏర్పాటుచేసిన ప్రత్యేక రక్షాబంధన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.పాల్గొన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలలు కలెక్టర్ గారికి ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం అనే శీర్షికతో ఉన్నటువంటి రాఖీలను కట్టడం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశమంతటా అన్నా చెల్లెలు అందరూ అత్యంత ప్రేమ ఆప్యాయత లతో జరుపుకునేటటువంటి గొప్ప పండగ రక్షాబంధన్ అని ఈ రక్షాబంధన్ సందర్భంగా బాలలందరూ బంగారు భవిష్యత్తును కలిగి ఉండాలని, చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశీర్వదించడం జరిగింది. ప్రభుత్వం బాలల కొరకు అనేక రకాలైనటువంటి రెసిడెన్షియల్ ఇతర హాస్టల్ లను ఏర్పాటు చేయడం జరిగిందని బాలల చదువుకు అత్యున్నత ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని, దీనిని బాలలందరూ సద్వినియోగం చేసుకొని మంచి విద్యా బుద్ధులు నేర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని తెలిపారు. ఎకో ఫ్రెండ్లీ రాఖీలను ఉపయోగించడం ద్వారా పర్యావరణానికి ఉపయోగ పడుతుంది.ఇది కొంతవరకు ప్లాస్టిక్‌ను తగ్గించడంలో సహాయపడు తుంది. మనం రోజూ వాడే ప్లాస్టిక్‌తో చాలా హానికరమైన ప్రభావాలు వున్నాయి. ఇవి నీటి వనరులలో వ్యర్థాలుగా వెళ్లి, జంతువులు తినీడం, జంతువుల మరణాన్ని కలిగిస్తాయి. జల జీవులకు సమస్యాత్మకం మారాయి. స్వచ్ఛమైన గాలితో ఇక్కడ అటవీ ప్రాంతంలో ఉండటం శుభపరిణామం, ప్రకృతిని కూడా రక్షించడానికి ప్రతి ఒక్కరూ సహజ ఉత్పత్తులను ఉపయోగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని జేఎం స్వర్ణలత లేనిన, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, బాలసదనం సూపరిండెంట్ సుమతి మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు బాలసదనం బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పై అన్ని మండలాల్లో ప్రజావాణి.జిల్లా కలెక్టర్

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా 12-12-2018 నుండి ఆగస్టు 15 2024 వరకు రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారిలో రుణమాఫీ కానీ వారు దరఖాస్తు చేసుకోవాలని, జిల్లాలోని 23 మండలాల్లో వ్యవసాయ అధికారులు (ఏ.వో)మంగళవారం (20-08-2024) నుండి 30-08- 2024 వరకు రైతు రుణమాఫీ పై ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రైతు రుణమాఫీ కానీ రైతులందరూ తమ తమ మండలాల్లోని వ్యవసాయ అధికారులను (ఏ.వో) కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలి అని తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చెల్లిస్తుందని. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు కల్పించిన ఈ సదావకాశాన్ని అర్హులైన రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏదేని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ దరఖాస్తులను వ్యవసాయ శాఖ సంబంధిత పోర్టల్ లో ఆన్లైన్ చేస్తామని తెలిపారు. జిల్లాలోని 23 మండలాల వ్యవసాయ అధికారుల పేర్లు మరియు ఫోన్ నెంబర్లు కింద పొందుపరచడం జరిగింది.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి టాప్ ప్రియారిటి ఇవ్వండి::

## జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.**



ములుగు ఆగస్టు 19: అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. తొ కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యాలయా లకు సంబంధించిన 05 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య,డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, ఇతర అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ హర్ష మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత...



పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ముత్తారం మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ చేసిన 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.ఆదివారం అర్ధరాత్రి సమయంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మండల కేంద్రంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, ముత్తారం మండల కేంద్రంలో గంట భీమయ్య అనే వ్యక్తి వద్ద అక్రమంగా ఉన్న 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని అన్నారు. గంట భీమయ్య పై తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## నిర్లక్ష్యంగా కారు నడిపి స్కూటీ ని ఢీ కొట్టిన యువకుడు



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో సోమవారం ఇల్లంతకుంట మండలం లో లైన్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న రాచపల్లి రాజయ్య అనే వ్యక్తి తనకు చెందిన ద్విచక్ర వాహనాన్ని తీసుకొని 33 కెవి లైన్ రిపేరును నాగంపేట బస్టాండ్ వద్ద చేస్తూ తన ద్విచక్ర వాహనాన్ని రోడ్డు పక్కన పార్కు చేయగా ఇల్లంతకుంట మండలంలోని మల్లన్న పల్లె గ్రామానికి చెందిన కలాల అఖిల్ అనే వ్యక్తి అధిక వేగంతో నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ రాజయ్య కు సంబంధించిన స్కూటర్ను ఢీ కొట్టి పక్కనే ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టి అనంతరం రోడ్డు పక్కన గల ఇనుప సామాను దుకాణంలోకి దూసుకుని వెళ్లి కారు పల్టీలు కొట్టినట్లు ఈ ప్రమాదంలో సుమారు రెండు లక్షల 30 వేల విలువైన ఆస్తి నష్టం జరిగిందని లైన్ ఇన్స్పెక్టర్ రాచపల్లి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ వరగంటి రవి తెలిపారు.

## అన్నా చెల్లెల ప్రేమ నిలువెత్తు సాక్ష్యం ఈ రక్షాబంధన్...

ప్రజా గొంతుక శ్రీరాంపూర్ ప్రతినిధి :

బైరి రిత్విక అయాన్స్ తమ్ముడికి అక్క రాఖీ కట్టి స్వీట్స్ తినిపించి రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ప్రతి ఒక్కరికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ రక్షాబంధన్ యొక్క గొప్పతనం గురించి వివరించారు రాఖీ అంటే రక్షాబంధనం అన్నా చెల్లెళ్ల ప్రేమానుబంధా నీకి నిలువెత్తు సాక్ష్యం. శ్రావణ పౌర్ణమి నాడు జరుపుకునే రాఖీ సోదర ప్రేమకు సంకేతం. అక్క లేదా చెల్లులు, సోదరుని చేతికి 'రాఖీ' కట్టి పదికాలాల పాటు చల్లగా ఉండాలని మనసారా కోరుకుంటుంది. తమ సంతోషాన్ని కోరుకునే సోదరిపై అన్నదమ్ములకు ఆత్మీయత మరింత బలపడు తుంది.రాఖీ పండుగ భారత దేశంలో మాత్రమే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులు జరుపుకునే ఒక ప్రసిద్ధ పండగ. ఈ పండుగ భారతీయ సంస్కృతి, ఐక్యతకు ఒక ప్రధాన ప్రతిబింభం.రాఖీ పౌర్ణమి రోజు సోదరీమణులు తమ సోదరులకు నుదుట తిలకం పెట్టి రాఖీ పట్టీలను కట్టి హారతి ఇస్తుంది. సోదరులు తమకు తోచిన బహుమతులు ఇచ్చి వారి దీవెనలు పొందుతారు. రాఖీ పండుగ కేవలం అన్నా చెల్లెలు లేకా అక్క తమ్ముళ్ల మద్యనే కాదు పురాణల ప్రకారం ఏ స్త్రీ అయినా పురుషుడికి కట్టే రక్షా తోరాన్ని రక్షా బంధనం అంటారు



# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక



వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా వనపర్తిని పట్టణ ఫోటోగ్రాఫర్స్ అందరూ పాలిటెక్నిక్ ఆవరణం దగ్గర చేరుకొని ఈరోజు ఉదయం 10 గంటలకు ఫోటోగ్రఫీ పితమయుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి ఫోటోగ్రాఫర్స్ ఐక్యత శ్లోకాలతో అక్కడి నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు బైక్ ర్యాలీ కొత్త బస్టాండ్ పొట్టి శ్రీరాములు విగ్రహం అంబేద్కర్ చౌరస్తా దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అక్కడినుండి గాంధీ చౌక్ వెళ్లి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుండి చేయూత అనాధ ఆశ్రమం చేరుకుని ఆశ్రమంలో చిన్నారులకు అన్నదానం చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వనపర్తి పట్టణంలో ఉన్నటువంటి సీనియర్ ఫోటోగ్రాఫర్లకు ఘనంగా సన్మానం చేశాము ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి వనపర్తి పట్టణ ఫోటోగ్రఫీ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నాము అదేవిధంగా ఈ సంవత్సరం కూడా చేయూత ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమాలు జరుపుకుంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఫోటోగ్రాఫర్లకు ఎలాంటి సహ సహకారాలు లేవు కాబట్టి ఇప్పటికైనా ఫోటోగ్రాఫర్లపై ప్రభుత్వం చొరవ చూపి వారికి సబ్సిడీ లోన్లు ఇస్తే చిన్నపాటి వీడియో %ఒ% ఫోటో కెమెరా లో కొనుగోలు చేసి వారి జీవనం కొనసాగించే విధంగా ప్రభుత్వం ఆదుకున్న వారు అవుతారని ఈ సందర్భంగా వారు మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు స్వప్న ఫోటో స్టూడియో రవి లతీఫ్ ఫోటో స్టూడియో రఫీ మమత స్టూడియో జబ్బర్ స్వాతి ఫోటో స్టూడియో శ్రీనివాసులు నిర్మల మరి పట్టణ అధ్యక్షులు రాము కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు యాదగిరి కోశాధికారి బాలు శ్రీనివాస్ సహాయ కార్యదర్శి నజీర్ నిరంజన్ సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్యామ్ లాల్ యాదవ్ ఈ నిరంజన్ రఫీ ముజ్జు కార్యక్రమంలో చాలామంది సీనియర్ ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది

# సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు సమన్వయం తో పనిచేయాలని

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక





వనపర్తి జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులతో సీజనల్ వ్యాధుల నివారణ పై సమీక్ష సమావేశం నిర్వహించార డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు జిల్లాలో ఎక్కడ నమోదు అయిన వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో పాజిటివ్ కేసు నమోదు అయినా వెంటనే జిల్లా వైద్య అధికారి వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలని సూచించారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి పేరు, సేల్ నెంబర్, పూర్తి చిరునామా గ్రూప్ లో పెట్టాలని చెప్పారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి కుటుంబ సభ్యులతోపాటు చుట్టూ పక్కల జ్వరం సర్వే చేయడం, రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించడం జరగాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అధికారులు పాజిటివ్ వచ్చిన ఇంటికి చేరుకొని దోమల వ్యాప్తి ఎక్కడి నుండి జరుగుతుంది అనేది పసిగట్టి నివారణ చర్యలు తీసుకోవాలి. కుటుంబ సభ్యులను బయటకు పంపించి పైరత్రియం స్ప్రే చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో నమోదు అయిన పాజిటివ్ కేసులు జిల్లా వైద్య శాఖకు తెలిస్తేనే నివారణకు చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. జ్వరం తో వచ్చే ప్రతి ఒక్కరి నుండి రక్త నమూనాలు సేకరించి డయగ్నోస్టిక్ కొరకు ఎలిజా సెంటర్ కు పంపించాలని సూచించారు. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు ఎక్కువ మొత్తంలో వైద్య ఖర్చులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య రేటు తెలిపే సూచిక బోర్డులు ఆసుపత్రి ప్రవేశ ద్వారం వద్ద పెట్టాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిజేరియన్ లు అధిక సంఖ్యలో జరుగుచున్నాయని వీటిని కట్టడి చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో పని చేసే మహిళా డాక్టర్లకు, మహిళా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ భద్రత కలిస్తుందని తెలియజేశారు. రాత్రి వేళల్లో పనిచేసే చోట ఒక కానిస్టేబుల్ ను ఉంచేందుకు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు కలిగిన నూతన ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్ లు, డయజ్ఞస్టిక్ సెంటర్లకు జిల్లా కమిటీ ద్వారా ఆమోదము కొత్తగా ఆసుపత్రులు, డయజ్ఞస్టిక్ సెంటర్లు, క్లినిక్ లు , పాత వాటికి రెన్యువల్ కోరుచు ఆన్లైన్ ద్వారా పెట్టుకున్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పరిశీలించింది. దరఖాస్తులో నిబంధనల ప్రకారం సమర్పించిన డాక్యుమెంట్లు, ఫోటోలు పరిశీలించి అన్ని అర్హతలు ఉన్న వాటికి కమిటీ ద్వారా ఆమోదం తెలిపింది. నిబంధనల ప్రకారం లేని వాటిని తిరస్కరించింది. జిల్లా వైద్య అధికారి డా. జయచంద్ర మోహన్, అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, డా. సాయినాథ్ రెడ్డి, పి హెచ్.సి ల మెడికల్ డాక్టర్లు, ప్రైవేట్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంపర బుగ్గమ్మ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ



ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన పంపర బుగ్గమ్మ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి వర్ధంతిని వారి కొడుకులు-కోడళ్ళుపంపర రాంచంద్రయ్య - రాజమణి,పంపర మల్లేషం-బాలమణి-బాలనర్సమ్మ,పంపర సత్యనారాయణ - మహాలక్ష్మి,కుమార్తెలు - అల్లుళ్ళు.గౌటె తిరుపతమ్మ - కీ?శే? యాదగిరి,పూస రాజవ్వ - యాదగిరి లు ఘనంగా నిర్వహించారు.వారి విగ్రహాలకు ఆదివారం పూల మాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు.అంతకు ముందు పంపర వీరయ్య బుగ్గమ్మ ల విగ్రహాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మనుమండ్లు, మనుమరాళ్ళు,బంధు మిత్రులు పాల్గొన్నారు.

# ఎడ్ల మధుసూదన్ రెడ్డి ఆర్దిక సహాయం

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

నిరుపేద ఆడబిడ్డ వివాహానికి ఎడ్ల మదుసూదన్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. బచ్చన్నపేట మండలంలోని గంగాపూరం గ్రామానికి చెందిన కర్ణలరజిత,కి.శే సుదర్శన్ దంపతులకు కుమార్తె రేఖ వివాహానికి ఎమ్ఎస్ఆర్ యూత్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎడ్ల మదుసూదన్ రెడ్డి ఆర్దిక సహాయం అందించారు. గ్రామస్థులు మాట్లాడుతూ ఎడ్ల మదుసూదన్ రెడ్డి గ్రామంలో నిరుపేదలకు సహాయం అందించి అందరికి అండగా నిలుస్తున్నారు నిరుపేదల ఆపద్బాంధవుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.నర్సింహులు,జె.సదానందం,జి.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

